అమ్మవార్లకు బోనం

- కాకాగూడ, బోయిన్‌పల్లి, రాంగోపాల్ పేట్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు
- పలు ఆలయాల్లో ప్రముఖుల పూజలు
- అమ్మవార్లకు మొక్కులు చెల్లించిన భక్తులు

బీజేఆర్‌నగర్ ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో బోనం తీసుకెళ్తున్న భక్తులు

మారేడ్‌పల్లి, ఆగస్టు 11: శ్రావణ మాస బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కంటోన్మెంట్ ఐదో వార్డులోని ముత్యాలమ్మ, జడల మైసమ్మ, నల్లపోచమ్మ, ఉప్పలమ్మ, ఈదమ్మ, కట్ట మైసమ్మ ఆలయాల్లో ఆదివారం బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్న అమ్మవారికి పూజలు చేశారు. మహిళలు బోనం ఎత్తుకొని పలు ఆలయాల్లో అమ్మవారికి సమర్పించి పూజలు నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ అనురాధ దంపతులు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావుల సతీశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తేలుకుంట సతీశ్ అరుణ్‌జ్యోతి, పెద్దాల నర్సింహ శారద, సి.బద్రినాథ్‌యాదవ్ ఆయా ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాల్లో పూజలు చేశారు. అదేవిధంగా మూడో వార్డులోని అన్నానగర్, మోండా డివిజన్ జయప్రకాశ్‌నగర్ లోని నల్లపోచమ్మ ఆలయం తదితర ప్రాంతాల్లో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

బోయిన్‌పల్లిలో..

బొల్లారం: బోనాల జాతరను పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్ బోయిన్‌పల్లిలోని దేవి నల్లపోచమ్మ, అన్నానగర్ లోని పోచమ్మ, రేణుక ఎల్లమ్మ, బీరప్ప ఆలయాల్లో భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అజిత్, ప్రేమ్‌ముదిరాజ్, దుర్గయ్య, నరేందర్, జహంగీర్, శ్రీకాంత్, మహేశ్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

గాంధీ దవాఖానలో..

బన్సీలాల్‌పేట్: గాంధీ దవాఖాన సెక్యూరిటీ సిబ్బంది బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించారు. ముఖ్యఅతిథిగా క్యాప్సీ అధ్యక్షుడు వీఎస్‌రెడ్డి, జీటీఎస్ ప్రతినిధి రవికుమార్ హాజరయ్యారు. చీఫ్ సెక్యూరిటీ అధికారి శివాజీ, సూపర్‌వైజర్లు జంగయ్య, శ్రీకాంత్, అంజనేయులు, లావణ్య, అనురాధ, వరలక్ష్మి పాల్గొన్నారు.

బోయిగూడలో..

బోయిగూడలో నిర్వహించిన బోనాల వేడుకలకు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఆయనను ఆలయ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కె.హేమలత, లష్కర్ జిల్లా సాధన కమిటీ అధ్యక్షుడు జి.పవన్‌కుమార్‌గౌడ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్‌రాజు, కె.లక్ష్మిపతి, ఏసూరి మహేశ్, బీజేపీ నాయకులు టి.రాజశేఖర్‌రెడ్డి, మర్రి పురూరవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పలు ఆలయాలను సందర్శించారు. ప్రముఖ తెలంగాణ జానపద గాయకుడు పెద్దపులి ఈశ్వర్ ఆలపించిన భక్తి సంగీత విభావరి అందరిని అలరించింది.

రాంగోపాల్ పేట్‌లో..

బేగంపేట్: రాంగోపాల్‌పేట్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. అంబేద్కర్‌నగర్ డబుల్‌బెడ్‌రూం గాలి మైసమ్మ, వెంగళ్‌రావు నగర్ రేణుక ఎల్లమ్మ, ఉప్పలమ్మ ఆలయాల్లో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఈ ఉత్సవాల్లో మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణగౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అమ్మవారికి పూజలు చేశారు. ఈ క్రమంలో ఆలయాల నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ నాయకులు దేవరాజ్, గణేశ్, నర్సింగ్‌రావు, సారయ్య, యాకయ్య, శ్రీనివాస్, కిరణ్, సాయిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌నగర్‌లో పూజల్లో పాల్గొన్న అత్తెల్లి అరుణ దంపతులు

చాచానెహ్రూనగర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

బోయిగూడ ఆలయం వద్ద లష్కర్ జిల్లా సాధన కమిటీ అధ్యక్షుడు పవన్‌కుమార్‌గౌడ్, తదితరరులు

ఐదో వార్డులో కాంగ్రెస్ నాయకుడు పెద్దాల నర్సింహ దంపతులు, సి.బద్రినాథ్‌యాదవ్‌ను శాలువాతో సత్కరించిన ఆలయ నిర్వాహకులు


గాంధీ దవాఖానలో క్యాప్సీ అధ్యక్షుడు వీఎస్ రెడ్డి, జీటీఎస్ ప్రతినిధి రవికుమార్ తదితరులు


బోయిగూడలో ఆలయానికి బోనం, తొట్టెల తీసుకెళ్తున్న భక్తులు

కాకాగూడలోని జడల మైసమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావుల సతీశ్ కుటుంబ సభ్యులు

మోండా డివిజన్ జయప్రకాశ్‌నగర్ బస్తీలో జరిగిన బోనాల ఉత్సవాల్లో జీహెచ్ఎంసీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సీఎన్ నర్సింహ ముదిరాజ్‌ను సత్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు శ్రీనివాస్ తదితరులు

జాతీయ స్థాయి నృత్య ప్రదర్శనలో..

కూచిపూడి నృత్య ప్రదర్శనలో జాతీయ స్థాయిలో శ్రీ బీక్షిత మొదటి బహుమతిని సాధించింది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగనపహడ్‌కు చెందిన తలారి శ్రీ బీ క్షిత హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొని మొదటి బహుమతిని సాధించడంతో అమె తల్లిదండ్రులతో పాటు స్థానికులందరూ అభినందించారు. – బండ్లగూడ

సౌండ్ తగ్గించమన్నందుకు కుర్చీతో దాడి

శేరిలింగంపల్లి, ఆగస్టు 11 : సౌండ్ తగ్గించాలని కోరినందుకు ఓ వ్యక్తి కుర్చీతో దాడి చేసిన సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఖాజగూడలోని లలిత భ్లూమ్‌ఫీల్డ్ విల్లాస్ గెటెడ్ కమ్యూనిటీస్‌లో విల్లా నంబర్ 16లో సూర్య, విల్లా 6లో రాజేంద్రన్ నివాసం ఉం టున్నారు. అయితే రాజేంద్రన్ నిత్యం భారీ సౌండ్‌తో మ్యూజిక్ వింటుంటాడు. సూర్య కొడుకు చదువుకునేందుకు సౌండ్ ఇబ్బందిగా మారడంతో తండ్రీకొడుకులిద్దరూ రాజేంద్రన్ విల్లాలోకి వెళ్లి ప్రశ్నించారు. దీంతో సూర్య, రాజేంద్రన్ మధ్య వాగ్వాదం చోటుచేసుకొంది. కోపోద్రిక్తుడైన రాజేంద్రన్ నా విల్లాలోకి వచ్చి ఎలా అడుగుతారని కుర్చీతో సూర్యపై దాడి చేయగా తలకు తీవ్రగాయాలయ్యాయి. బాధితుడి భార్య ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆదివారం బోయిన్‌పల్లి వాయునగర్ కమ్యూనిటీ హాల్‌లో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి మలయాళీ కౌన్సిల్ సభ్యులతో కలిసి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెబాస్టియన్, మెల్విన్, రేనాల్డ్, హసీన్, అమరేందర్, రిజ్వాన్, ఇర్ఫాన్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

– బొల్లారం

స్కై ఫౌండేషన్ అన్నదానం

బన్సీలాల్‌పేట్, ఆగస్టు 11: పద్మారావునగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 258వ అన్నదానం నిర్వహించారు. రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై ఉంటూ ఆకలితో అలమటించే వృద్ధులను, నిరాశ్రయులను, దివ్యాంగులను అప్యాయంగా పలకరించి వారికి భోజనం సమకూర్చామని ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని తెలిపారు. అనాథలు, నిరాశ్రయులను చేరదీసి వారికి ఆశ్రయం, ఉపాధి అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ఫౌండేషన్ సభ్యులు హరీశ్, ఇర్ఫాన్, సాయి తేజ పాల్గొన్నారు.

స్కందగిరి ఆలయంలో కుంకుమార్చన

స్కందగిరి ఆలయంలో కోటి కుంకుమార్చన పూజలకు హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

బన్సీలాల్‌పేట్, ఆగస్ట్ 11: విశ్వ శాంతి కోసం పద్మారావునగర్‌లోని స్కందగిరి సుబ్రమణ్యస్వామి ఆలయంలో కోటి కుంకుమార్చన మహాయజ్ఞం ఆదివారం ప్రారంభమైంది. వారణాసి నుంచి వచ్చిన స్వామి అభిషేక్ బ్రహ్మచారి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో వెయ్యి మంది సుహాసిని మహిళలు, సాధువులు కలిసి శ్రీవిద్య కోటి కుంకుమార్చన నిర్వహిస్తున్నారు. తొలిరోజు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి, తెలంగాణ హైకోర్టు జడ్జి ఎన్.రాజేశ్వర రావు, యువచేతన జాతీయ కన్వీనర్ రోహిత్‌కుమార్‌సింగ్, బీజేపీ నాయకుడు మురళీధర్‌రావు హాజరయ్యారు.

బేగంపేట్ డివిజన్ ప్రకాశ్‌నగర్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ పర్యటించారు. అక్కడ నల్ల పోచమ్మ దేవాలయంలో పూజలు చేశారు. నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బేగంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు విశాల్ సుదం, రమేశ్, గోవింద్, బాలు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

– బేగంపేట్

ఖుదీరామ్ బోస్ వర్ధంతి

ఆలిండియా డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యం కోసం 18 ఏండ్ల వయసులో ఉరికంభం ఎక్కిన మహనీయుడు ఖుదీరామ్ బోస్ వర్ధంతి కార్యక్రమాన్ని లక్డీకాపూల్‌లో నిర్వహించారు. ఏఐడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశ్, రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, సభ్యులు స్వాతి, నితీశ్, ప్రతిభ, నాగరాజు, వినోద్, సిద్దార్థ్, ప్రణవ, శశాంక్ పాల్గొన్నారు.

- తెలుగు యూనివర్శిటీ

కాచిగూడ, ఆగస్టు 11: కరాటే నేర్చుకోవడానికి విద్యార్థినులు ముందుకు రావాలని జైళ్ల శాఖ డీజీపీ డాక్టర్ సౌమ్యమిశ్రా అన్నారు. బెంగళూర్‌లో నిర్వహించిన 10వ షోటోఖాన్ జాతీయ కరాటే పోటీల్లో బర్కత్‌పుర జీవీఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు 19 మంది పాల్గొనగా 33 బంగారు, 3 రజత పథకాలు సాధించి, చాంపియన్‌షిప్ కప్‌ను కైవసం చేసుకున్నారు. ఆదివారం జీవీఆర్ కరాటే అకాడమీలో నిర్వహించిన కార్యక్రమానికి జైళ్ల శాఖ డీజీపీ సౌమ్యమిశ్రా ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. అకాడమీ డైరెక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, కరీం, అమృతరెడ్డి, గణ సంతోషిని రెడ్డి పాల్గొన్నారు.

వీరబద్రీయ సంఘం పార్సిగుట్ట నూతన కమిటీ

సికింద్రాబాద్, ఆగస్టు 11: తెలంగాణ వీరబద్రీయ కుల సంఘం పార్సిగుట్ట నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షుడిగా మల్లూరి సునీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా మహంకాళి రమేశ్, కోశాధికారిగా మిట్టపల్లి వెంకట్, ముఖ్య సలహాదారులుగా రావుల సమ్మయ్య, రావుల లింగయ్య, మహంకాళి సుదర్శన్, మల్లూరి నాగులు, ఉపాధ్యక్షులుగా మహంకాళి ఉపేందర్, శివకవి రాజు, పొన్నాల రామచందర్, రావుల సతీశ్, మల్లూరి లింగమూర్తి, మిట్టపల్లి జగదీశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీస్‌గా కందుకూరి సైదులు, మహంకాళి సాయి, కాటి వంశీని జాతీయ కమిటీ అధికార ప్రతినిధి చెవ్వ రాజయ్య ప్రమాణ స్వీకారం చేపించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు మహంకాళి భూపతి, ప్రధాన కార్యదర్శి కర్నె సురేందర్, కోశాధికారి యాదగిరి, గౌరవ సలహాదారులు, కర్నె శివకుమార్, చెవ్వ పాండు, జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు మల్లూరి అనిల్ కుమార్, చేవ్వా అంజన్న, రావూరి కృష్ణ, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అగుళ్ల మల్లేశ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చెవ్వ వీరస్వామి, వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు మల్లూరి, ములుగు జిల్లా అధ్యక్షుడు బాణాల రాజకుమార్, బాలాజీనగర్ సంఘం అధ్యక్షుడు మల్లూరు యాదగిరి, జనగాం జిల్లా నాయకులు, అమీన్‌పుర, పటాన్‌చెరువు, ఉప్పల్, పార్సిగుట్ట, ఆర్సీపురం, రాంనగర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ వీరబద్రీయ కుల సంఘం నూతన కమిటీ

పబ్‌లో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

వెంగళరావునగర్, ఆగస్టు 11:జూబ్లీహిల్స్‌లోని తబులా రాసలో శనివారం రాత్రి ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పబ్‌లో ఉన్న వారిని పరీక్షించి నమూనాలను సేకరించారు. 20 మందిని పరీక్షించగా ఎలాంటి మత్తు పదార్థాలు సేవించలేదని తేలింది. తనిఖీలు అన్ని సముదాయాల్లో కొనసాగుతాయని, మాదక ద్రవ్యాలు సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జూబ్లీహిల్స్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు హెచ్చరించారు.

జూబ్లీహిల్స్‌లో పబ్ వద్ద తనిఖీలు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

హర్ ఘర్ పే తిరంగా...


వారాసిగూడ చౌరస్తాలోని నేతాజీ విగ్రహం వద్ద నాయకులు

సికింద్రాబాద్, ఆగస్టు 11: హర్ ఘర్ పే తిరంగా కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సమరయోధుల విగ్రహాలను పండ్రాగస్టులోపు శుద్ధి చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం వారాసిగూడలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని బౌద్ధనగర్ మాజీ కార్పొరేటర్ స్వరూప ఆధ్వర్యంలో శుద్ధి చేశారు. కార్యక్రమంలో దత్తు, సుబ్బారావు, సురేశ్, సుశీల, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకర్శించేలా..! బంతిపూల వనం.. పిటోనియ పూలతో అటు సందర్శకులను.. ఇటు వాహనదారులను ఆకర్శిస్తున్నది. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పీవీమార్గ్‌లో పీవీ విగ్రహానికి ఎదురుగా ఉన్న ఈ ప్రకృతి వనం దర్శనమిస్తున్నది. – ఖైరతాబాద్

అంబేద్కర్ ఆశయాలను సాధించాలి

అంబేద్కర్ విగ్రహం ఎదుట కేక్ కట్ చేస్తున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

ఎర్రగడ్డ, ఆగస్టు 11: అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బోరబండలోని బాబాసాహెబ్ విగ్రహానికి పుష్పాంజలి కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నారు. ఈ ఆదివారం 100వ వారం కావడంతో వీకర్‌సెక్షన్ అంబేద్కర్‌నగర్ చౌరస్తాలోని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాల సమర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఏడీ మధు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు మనమందరం కట్టుబడి ఉండాలన్నారు. తెలంగాణ నూతన సచివాలయానికి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అంబేద్కర్ పేరు పెట్టడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రతి ఆదివారం ఈ పుష్పాంజలి కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో మధుతో పాటు సంఘం నాయకులు డి.లక్ష్మయ్య, వెంకటాద్రి, పరమేశ్, కుమార్, మధుసూదన్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

రైల్లో దొంగతనం

కాచిగూడ, ఆగస్టు 11 : మైసూర్ రైల్లో దొంగతనం జరిగింది. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్‌కు చెందిన భాస్కర్‌రావు భార్య రత్నకుమారి మైసూర్ రైల్లో కాచిగూడకు ఆదివారం చేరుకున్నారు. తన బ్యాగును చూసుకునే సరికి అందులోని 13 తులాల బంగారు ఆభరణాలు, ఖరీదైన ఫోన్ కనిపించ లేదు. అవి దొంగతనానికి గురైనట్లు గుర్తించి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ దేవేందర్ తెలిపారు.